# SOCIAL STUDIES PRE-PUBLIC PAPER - 1

# ANSWERS

## SECTION - I

1. Idli, dosa, car, notebook etc.
2. Less Developed Nations - India
3. Two hours
4. A only
5. White Ration card & Antyodaya card
6. Tropical cyclone occurs over the ocean in areas near the equator
7. UNITED NATIONS EDUCATIONAL SCIENTIFIC AND CULTURAL ORGANISATION
8. CCP
9. International Women's Suffragist movement
10. 1. NDA by BJP    2. UPA by Congress
11. Medha Patkar
12. Bangladesh

## SECTION - II

**13. What are called Mega cities ?**

**A.** The cities having more than 10 million persons are Mega cities.

**14. "For Indian's there is not only economic relation but also spiritual relation with the river Ganges". Comment on it.**


**A.** 1. The longest river in India is the Ganges.

2. This is the fusion of the two rivers Alakananda and Bhagirathi.
3. There is an internal relationship to the Indians especially to the Hindus with this river.
4. Hindus treat this river as their sacred river.
5. They believe that if the relics of their ancestors are drowned in this river, they will go to heaven.


## 15. Draw a Pie diagram based on the information given below.

| Type of farmer | Size of plots | Percentage of farmers | Percentage of cultivated area |
|---|---|---|---|
| Small farmers | Less than 2 ha | 87% | 48% |
| Medium and large farmers | More than 2 ha | 13% | 52% |

**A.** Type of farmers (%) Distribution of land cultivated by farmers (%)




## 16. Observe the below India map which is based on the basis of Inter-state migration and answer the question that follows.




**Q. From which states people migrate to Delhi ?**

**A.** 1. This is the urban migration.

2. People's migration to Delhi from Uttar Pradesh Bihar and Haryana.

**17. Mention any two steps which were taken by the French to improve rice production in Vietnam.**

**A.** 1. The French began by building canals and draining lands in the Mekong.

2. The vast system of irrigation was built.

3. New railway lines were built.


**18. Which welfare schemes initiated by N.T. Rama Rao are still continuing with some change in Andhra Pradesh ?**

**A.** 1. Mid-day meal scheme in the government schools.

2. Sale of rice at subsidy rates to the poor.

**19. Observe the following pie-diagram and answer the given questions.**

*Graph 1 : Seat Share of various political parties in 1952 and 1962*




**i) Which political party lost their majority in 1962 than in 1952 ?**

**A.** Indian National Congress.

**ii) Which political parties had disappeared till 1962 ?**

**A.** Kissan Mazdoor Praja Party

People's Democratic Front

Ganatantra Parishad

**20. Observe the picture and answer the given questions.**




**Bhopal gas tragedy being commemorated**

**1. What does the picture show ?**

**A.** The picture shows about the Bhopal gas tragedy.

**2. When did Bhopal gas tragedy happen ?**

**A.** Bhopal gas tragedy happened in 1984.

## SECTION - III

**21. Pesticides will have positive and negative effects on environment. Explain this statement.**

**A.** Pesticides are the most important component of modern Agriculture.

**Positive effects :**

1. They are used to protect crops from pests.
2. The yield is high.

**Negative effects :**

1. If has adverse affect on environment.
2. The environment is unable to absorb the toxic substances beyond a point.


**22. "India cannot achieve the real and sustainable development, unless the role of women is much fastered'. Asses the role of women in this regard.**

**A.** 1. In India half of its population are women.

2. But they are not producing half of the share in Gross Domestic Product.

3. This is mainly because many women are limited their potentialities only to their houses.
4. If all women are educated and allowed to work outside, this definitely turns the composition of GDP.


**23. Observe the graph given below and write your observations.**




**A. I observed the following :**

1. Population census have been taken for every 10 years.
2. From the year 1921 onwards population increases very highly due to the following reasons:
   1. Improved medical facilities.
   2. Declination of the impact of famines.

**24. Based on the map given below name any four states which are drained by the river Ganga.**




**A. The following states are drained by the river Ganga :**

1. Uttarakhand  2. Uttar Pradesh  3. Bihar  4. West Bengal


**25. Prepare any four slogans on the prevention of wars.**

**A.** 1) Avoid wars and live peacefully.
2) Spread the theme of love and uproot hatred.
3) Respect the feelings of others.
4) Respect international laws and promote international brotherhood.
5) Live for good cause and preserve world peace.
6) Love human beings and promote social progress.

**26. How did the education system in Vietnam contribute to the emergence of nationalist ideas?**

**A.** 1) In Vietnam, teachers and students did not blindly follow the curriculum given by the French.
2) While teaching, Vietnamese teachers quietly modified the text and criticised what was stated.
3) The students were inspired by patriotic feelings.
4) The primary objective of the students who went to Japan for modern education was to drive out the French from Vietnam.

**27. Analyse the graph about Constitutional amendments given below and write your observations.**




**A.** 1) Least number of amendments are made in 1951-60.
2) The number of total constitutional amendments done in between 1951 and 2013 was 99.
3) Highest number of amendments are made during the decades 1971-80 and 1981-90.
4) Equal number of amendments are made during the decades 1971-80 and 1981-90.

**28. What are the basic features of social movements ?**

**A.** 1) Social movements have raised diverse demands of environment or human rights or equality.

2) In some contexts, these resist changes that are forced on them. **Ex :** Construction of power projects.

3) In some contexts, these demand for change. **Ex :** Meira Paibi movement.

4) These often distant from individual political parties and more united under a single cause.

5) Their programmes are envisaged through participatory and democratic manner.

6) Social movements arise when people feel that their expectations were unmet by political systems.

## SECTION - IV

**29. Describe any four of major relief divisions of Indian land mass.**

**A. I. Himalayas :**

1) To the north of India, Himalayan mountains extend from west to east at a length around 2400 Kms.

2) There are three parallel ranges viz. Himadri, Himachal and Shivaliks.

**II. Indo-Gangetic Plains :**

1) Indo-Gangetic Plain is formed with the interaction of the rivers Ganga, Indus, Brahmaputra and their tributaries.

2) These fertile alluvial plains are suitable for agriculture.

**III. Peninsular Plateau :**

1) The Indian plateau is also known as the peninsular plateau as it is surrounding by the sea on the three sides.

2) It is broadly divided into two parts : Malwa plateau and Deccan plateau.

### IV. Coastal Plains :

1) The Western coastal plain is extended between Western Ghats and Arabian Sea. The East coastal plain is extended between Eastern Ghats and Bay of Bengal.
2) These coastal plains are known locally by different names.
   **Eg :** Coast of AP - Circar Coast; Coast of Kerala - Malabar Coast etc.

### V. Thar Desert :

1) Thar desert lies in the rain shadow region of Aravali mountains.
2) Luni is the only river in this region.

### VI. Islands :

1) Andaman and Nicobar islands are in Bay of Bengal. They are of volcanic origin.
2) Lakshadweep islands are in Arabian Sea. They are of coral origin.

**(OR)**

**"The Indian agriculture depends completely on the monsoon". Explain.**

**A.** 1) The climate of India is strongly influenced by the monsoon winds.
2) We have tropical monsoon type of climate.
3) Our economy is basically an agricultural based economy.
4) Our agriculture mainly depends upon rainfall.
5) Rainfall in turn depends upon monsoons.
6) Towards the end of the summer, we receive "Pre monsoon showers" in Deccan Plateau which help in the "ripening of mangoes".
7) Between June and September, the south-west monsoons blow in two branches - the Arabian sea branch and the Bay of Bengal branch. Except Tamil Nadu coast, entire India receives rainfall during this season.
8) During the south-west monsoon season we grow "Kharif Crop".
   **Ex :** Rice.

9) October to December is the North-East monsoon season. During this season cyclones are common due to western disturbances which causes low to moderate rainfall.
10) During this season we grow "Rabi Crop".
11) Hence we can say Indian agriculture completely depends on monsoons.

**30. What are the welfare schemes implementing in Andhra Pradesh by present Government?**

**A.** Arogya Sri
YSR Jalayagnam
Ban on Alcohol
Amma Vodi
YSR Asara
Housing for all poor.

**(OR)**

**Mention the challenges of urbanization and suggest remedies.**

**A. Urbanisation :** The migration of people from rural areas to urban areas is called urbanisation.

**Causes of urbanisation :**

1) Natural growth
2) Inclusion of rural areas and
3) Migrations
4) Increase of opportunities and facilities.

**Challenges of urbanisation :**

1) The rapid inflows of rural population to urban places give rise to housing problem and thus slums are developed in these places.
2) The decrease in rural population effects the agricultural production due to shortage of workers in rural areas.
3) Due to use of more vehicles, air, water, sound pollutions are increased.
4) Traffic problem will arise.
5) Proper drainage facilities are not expanded.

6) Using of plastic covers are increased and causing pollution.
7) The unemployment increases in urban areas.
8) Due to this, various criminal activities, corruption, etc. increase affecting the law and order system.

**Remedies** :

1) Controlling of migrations from villages to towns and cities.
2) Recycling of waste materials.
3) Provide more employment opportunities in villages.
4) Eradicate the use of plastic.

**31. "It would be a great disaster to human kind if another World War brake out today". Comment.**

**A.** 1) Many lives were lost in World Wars.
2) First World War saw 1 crore casualities and Second World War 2.5 crores.
3) Most of them were men under 40 years.
4) Both World Wars witnessed the usage of Chemical Weapons even atom bombs.
5) If an atom bomb blasts accidentally, even it could cause heavier human loss.
6) We are living till that danger is looming large at us.
7) If a Third World War were to came, it would definitely cause greater loss to human race.


**(OR)**

**"The 73rd Constitutional Amendment is useful for Local Self Government". Explain reasons.**

**A.** 1) 73rd Constitutional amendment definitely useful for local self government.
2) State governments decide on what functions were to be devolved to local self governments.
3) Women and Scheduled Caste and Tribes are provided with reservation of seats in local self governments.

## 32. Observe the given graph and analyse it.

### India's and Pakistan's Military Expenditures




**A.** 1) The graph explains about India and Pakistan military expenditures.

2) Pakistan had spent more on military expenditure as % GDP.

3) The military expenditure of India was also high.

4) India had spent less on military expenditure as % GDP.

Both countries gave importance to gather more & more weapons because always Pakistan is provoking India on the issue of Jammu & Kashmir.

In 2016 Uri incident also happened. India faces problem with China also.

(or)

Since 1988 Pakistan military expenditure has not been high. Since 2000 onwards it has been increasing. Though the amount is increased its expenditure in GDP percentage is decreasing. It seems to be less but in total it is more and dangerous to its neighbouring countries like India. At the same time India is also increasing its expenditure on military to protect its people from neighbouring countries.

**(OR)**

**Based on the information given below, answer the following questions.**

**Timeline**

| Event | Year |
|---|---|
| Debates over socialism in Russia. | • 1850s - 1880s |
| Formation of the Russian Social Democratic Workers Party. | • 1898 |
| The Bloody Sunday and the Revolution | • 1905 |
| 2nd March - Abdication of the Tsar. 24th October - Bolshevik uprising in Petrograd. | • 1917 |
| The Civil War. | • 1918-20 |
| Formation of Comintern. | • 1919 |
| Beginning of Collectivisation. | • 1929 |

1) **Which was the first country that established the socialist government in the World ?**

A. USSR (or) Russia.

2) **What were the Russian Emperors called ?**

A. Tzars.

3) **Name the international organisation which was formed to promote socialist ideology ?**

A. Formation of Comintern.


4) **When did Civil War was broke out in Russia ?**

A. 1918-1920.

**33. A) Mark the following on the outline map of India.**

| | | | |
|---|---|---|---|
| **a)** 1) Kudankulam | | **b)** | 1) Most Populous State |
| 2) R. Narmada | **(OR)** | | 2) The Coral origin Island |
| 3) Thar Desert | | | 3) Ladakh |
| 4) Manipur | | | 4) Kerala |

**A.**



**B) Mark the following on the outline map of World.**

**a)** 1) South Africa
2) Egypt
3) Paris
4) Washington

**(OR)**

**b)** 1) Vietnam
2) The Head Quarters of U.N.O.
3) Brazil
4) Australia

**A.**



# సాంఘిక శాస్త్రం PRE-PUBLIC PAPER - 1

# ANSWERS

## SECTION - I

**1.** ఇడ్లి, దోశ, కారు, నోటు పుస్తకం మొదలైనవి.

**2.** అభివృద్ధి చెందని దేశం – ఇండియా

**3.** 2 గంటలు

**4.** A మాత్రమే

**5.** తెల్లరేషన్ కార్డు మరియు అంత్యోదయ కార్డు.

**6.** భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న సముద్రాలలో ఉష్ణమండల తుపానులు సంభవిస్తాయి.

**7.** విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ

**8.** చైనా కమ్యూనిస్టు పార్టీ.

**9.** అంతర్జాతీయ మహిళల ఓటుహక్కు ఉద్యమ సంస్థ

**10.** 1. NDA – భారతీయ జనతాపార్టీ
2. UPA – కాంగ్రెస్

**11.** మేధాపట్కర్

**12.** బంగ్లాదేశ్

## SECTION - II

**13. మహానగరాలు అని వేటిని పిలుస్తారు ?**

**జ.** కోటి జనాభాకి మించి ఉన్న నగరాలను మహానగరాలు అంటారు.


**14. "భారతీయులకు గంగానదితో ఆర్థికపరమైన సంభంధాలే కాకుండా ఆధ్యాత్మికపరమైన సంబంధాలు కలవు" – వ్యాఖ్యానించుము.**

**జ.**
1. భారతదేశంలోని అంతిపెద్ద పొడవైన నదీవ్యవస్థ గంగానదీ వ్యవస్థ.
2. ఇది రెండు నదుల కలయిక. ఒకటి భగీరథి, రెండవది అలకనంద.
3. హిందువులకు గంగానది చాలా పవిత్రమైన నది.
4. వారి పూర్వీకుల అవశేషాలను గంగానదిలో విడిచిపెట్టినట్లయితే వారికి మోక్షం కలుగుతుందని విశ్వాసం.
5. ఏవైనా ప్రారంభోత్సవాలకు ముఖ్యమైన పూజాదిక్రతువులకు గంగానది నీటిని తెప్పించుకుంటారు.

**15. ఈ క్రింద ఇవ్వబడిన సమాచారాన్ని పై చార్టులో చూపించండి.**


| రైతుల రకాలు | సాగుభూమి విస్తీర్ణం | రైతుల శాతం | సాగుభూమి శాతం |
|---|---|---|---|
| చిన్న రైతులు | 2 హెక్టార్ల కంటే తక్కువ | 87% | 48% |
| మధ్యతరగతి, పెద్ద రైతులు | 2 హెక్టార్ల కంటే ఎక్కువ | 13% | 52% |

**జ.** **రైతుల రకాలు** **రైతులు సాగుచేస్తున్న భూమి పంపిణి**




**16. ఈ క్రింద ఇవ్వబడిన మ్యాప్‌ని పరిశీలించి, అడిగిన ప్రశ్నకు సమాధానమును వ్రాయుము.**

**పట్టణం నుంచి పట్టణానికి అంతర రాష్ట్ర నికర వలస అంచనా, పట్టణ అంతర రాష్ట్ర వలస 2001-2011**




**ప్రశ్న : ఏ రాష్ట్రం నుండి ప్రజలు ఢిల్లీకి వలస వెళుతున్నారు ?**

**జ.** 1. ఇది పట్టణం నుంచి పట్టణానికి అంతర రాష్ట్ర వలస.

2. ఇక్కడ ప్రజలు హర్యానా, బీహార్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుండి ఢిల్లీకి వలస వెళుతున్నారు.

**17. వియత్నాం దేశంలో వరి ఉత్పత్తిని పెంచడానికి ఫ్రెంచి ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?**

**జ.** 1. కాలువలు నిర్మించి సాగునీరు అందించారు.

2. మెకాంగ్ డెల్టా ప్రాంతంలో సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి, బీడు భూముల నుంచి నీటిని తోడి కాలువల నిర్మాణం చేపట్టారు.


**18. మాజీ ముఖ్యమంత్రి శ్రీ. ఎన్.టి. రామారావుగారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ప్రస్తుతం మన రాష్ట్రంలో కొన్ని మార్పులతో కొనసాగుతున్నవి ఏవి ?**

**జ.** 1. ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న మధ్యాహ్న-భోజన పథకం.

2. సబ్సిడీ ధరలతో ప్రజాపంపిణీ వ్యవస్థలో ఇస్తున్న నిత్యావసరాలు.

**19. ఈ క్రింద ఇవ్వబడిన పై చార్టును పరిశీలించి, అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.**

*1952, 1962 ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు గెలుచుకున్న స్థానాలు*




ప్రశ్నలు :

**1. ఏ పార్టీ 1952తో పోల్చితే, 1962లో జరిగిన ఎన్నికలలో తన మెజారిటిని కోల్పోయింది ?**

**జ.** భారత జాతీయ కాంగ్రెస్

**2. 1962 నాటికి లేనటువంటి పార్టీలు ఏవి ?**

**జ.** 1. కిసాన్ మజ్దూర్ పార్టీ

2. పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్

3. గణతంత్ర పరిషత్

**20. ఈ క్రింది చిత్రాన్ని పరిశీలించి, అడిగిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.**




**ప్రశ్నలు :**

**1. ఈ చిత్రం మనకు ఏమి తెలియ చేస్తుంది ?**

**జ.** ఈ చిత్రం మనకు భోపాల్ గ్యాస్ దుర్ఘటనను తెలియచేస్తుంది.

**2. భోపాల్ గ్యాస్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది ?**

**జ.** భోపాల్ గ్యాస్ దుర్ఘటన 1984వ సంవత్సరంలో జరిగింది.

## SECTION - III

**21. రసాయనిక పురుగుల మందు పర్యావరణంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో వివరించండి.**

**జ.** 1. రసాయనిక పురుగుల మందు వినియోగం పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

2. ఒక స్థాయిని మించిన విషపదార్థాలను పర్యావరణం జీర్ణించుకోలేదు.

3. పురుగుల మందులలోని భారలోహాలు పర్యావరణంలో కరిగిపోకుండా జీవులలో పేరుకొనిపోతాయి.

4. గాలి, నీళ్ళు, మొత్తం పర్యావరణం ఎండోసల్ఫాన్‌తో ప్రభావితమైన ఘటన కేరళలోని కాసరగోడ్‌లో జరిగింది.


**22. భారతదేశం ఎప్పటికీ సుస్థిరమైన మరియు నిజమైన అభివృద్ధిని చేరుకోలేదు ఎందుకనగా అన్ని రంగాలలో ఆడవారి భాగస్వామ్యం తక్కువగా ఉండటమే. - వ్యాఖ్యానించుము.**

**జ.** 1. మనదేశ జనాభాలో సగం మంది మహిళలే ఉన్నారు.

2. మహిళలు చేస్తున్న ఉత్పత్తి మనదేశ GDP లో సగం కూడా లేదు.

3. దీనికి ప్రధాన కారణం మహిళలు వారి శక్తి సామర్థ్యాలను వారి గృహ అవసరాలకు ఎక్కువగా వినియోగించడం.
4. ఎక్కువ మంది మహిళలు చదువుకొని మంచి ఉద్యోగాలలో ఉన్నట్లయితే మనదేశ GDP ఎక్కువగా ఉంటుంది.

**23. ఈ క్రింద ఇవ్వబడిన గ్రాఫ్‌ను పరిశీలించి మీరు గమనించింది వ్రాయగలరు.**





**జ. నేను ఈ క్రింది విషయాలను గమనించాను :**

1. జనాభా లెక్కలను ప్రతి పది సంవత్సరాలకు లెక్కిస్తారు.
2. 1911-1921 దశాబ్దంలో జనాభా తగ్గింది.
3. 1921వ సంవత్సరం నుండి జనాభా ఎక్కువగా పెరగసాగారు.

**దానికి గల కారణాలు :**

1. మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోనికి రావడం.
2. కరవుల ప్రభావం తగ్గిపోవడం.

**24.** **ఈ క్రింద ఇవ్వబడిన మ్యాప్‌ని పరిశీలించి ఏ రాష్ట్రాలగుండా గంగానదీ ప్రవాహం వెళుతుందో వ్రాయండి. ఏవైనా నాలుగు రాష్ట్రాల పేర్లు వ్రాయండి.**




**జ.** 1. ఉత్తర ప్రదేశ్     2. ఉత్తరాఖండ్

3. బీహార్     4. పశ్చిమ బెంగాల్

**25.** **యుద్ధాలను నివారించడం గురించి రెండు నినాదాలు రూపొందించండి.**

**జ.** **యుద్ధాలను నివారించడం గురించి రెండు నినాధాలు :**


1. యుద్ధం వద్దు – శాంతి ముద్దు.
2. పొరుగు దేశాల వారిని ప్రేమించండి – వారూ మన వంటివారే.
3. ఆయుధాలు వద్దు – అభివృద్ధి ముద్దు.
4. విశ్వ మానవ సౌభ్రాతృత్వం – భగవంతునికి ప్రీతి.
5. యుద్ధాలను వీటో చేద్దాం – ప్రపంచ శాంతికి పట్టం కడదాం.

**26.** **వియత్నాం జాతీయ ఉద్యమంలో పాఠశాల విద్య పాత్రను వివరించండి.**

**జ.** **వియత్నాం జాతీయ ఉద్యమంలో పాఠశాల విద్య పాత్ర :**

1. ఫ్రెంచివాళ్ళు ఇచ్చిన పాఠ్యాంశాలను టీచర్లు గుడ్డిగా అనుసరించలేదు.
2. పాఠాలు చేప్పేటప్పుడు వియత్నాం టీచర్లు పాఠాలలో ఉన్న దానిని మార్చి ఫ్రెంచి ప్రభుత్వాన్ని విమర్శించేవారు.
3. కార్యాలయాలలో ఉద్యోగాలకు వియత్నామీయులను అనర్హులుగా చేసే విధంగా ఉన్న వలస ప్రభుత్వ ప్రయత్నాలను విద్యార్థులు ప్రతిఘటించసాగారు.
4. దేశభక్తి భావంతో సమాజ ప్రయోజనం కోసం పోరాడటం, విద్యావంతుల విధి అను నమ్మకంతో వారు ప్రేరణ పొందారు.

**27. ఈ క్రింద ఇవ్వబడిన రాజ్యాంగ సవరణలకు సంబంధించిన గ్రాఫును విశ్లేషించి, మీ పరిశీలన రాయండి.**




*రేఖాచిత్రం : 1950, జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటినుంచి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.*

జ. 1. 1951–60 దశాబ్దంలో అత్యల్పంగా రాజ్యాంగ సవరణలు జరిగాయి.
2. 2013 వరకు జరిగిన మొత్తం రాజ్యాంగ సవరణలు 99.
3. 1971–80 మరియు 1981–90 దశాబ్దాల కాలంలో అత్యధికంగా సవరణలు జరిగాయి.
4. 1971–80 మరియు 1981–90 దశాబ్దాలలో సమానంగా సవరణలు జరిగాయి.

**28. సామాజిక ఉద్యమాల మౌలిక అంశాలు ఏమిటి ?**

జ. 1. వివక్షతతో కూడిన చట్టాలను శాంతియుతంగా ఉల్లంఘించడం.
2. ప్రజలకు స్వేచ్ఛాపూరిత, భావ ప్రకటన వంటివి.
3. పర్యావరణ ఉద్యమాలలో – నష్టపరిహారం, పునరావాసం.
4. సారా వ్యతిరేక ఉద్యమాలు.
5. మైరా పైబీ ఉద్యమంలో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని రద్దుచేయాలని కోరటం జరిగింది.
6. సామాజిక ఉద్యమాలన్నీ రాజకీయ పార్టీలకు దూరంగా ఉండి ఒక ఆశయం కోసం పనిచేస్తాయి.
7. కొన్ని సందర్భాలలో తమపై రుద్దిన మార్పులను ఈ ఉద్యమాలు ప్రతిఘటించాయి.
8. మార్టిన్ లూథర్ కింగ్, మైరా పైబీ వంటి కొన్ని ఉద్యమాలు మార్పును కోరుకున్నాయి.

# SECTION - IV

**29. భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలు ఏవి ? హిమాలయ ప్రాంత భౌగోళిక పరిస్థితులలో ద్వీపకల్ప పీఠభూమిని పోల్చండి.**

**జ. A) భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలు :**

i) హిమాలయాలు
ii) గంగా-సింధూనది మైదానం
iii) ద్వీపకల్ప పీఠభూమి
iv) తీరప్రాంత మైదానాలు
v) ఎడారి ప్రాంతం
vi) దీవులు

**B) హిమాలయ ప్రాంత భౌగోళిక పరిస్థితులతో ద్వీపకల్ప పీఠభూమిని పోల్చుట :**

| హిమాలయ ప్రాంతం | ద్వీపకల్ప పీఠభూమి |
|---|---|
| i) హిమాలయ పర్వతాలు ఒక చాపం వలె పడమర నుంచి తూర్పునకు విస్తరించి ఉన్నాయి. | i) ద్వీపకల్ప పీఠభూమి మెట్టపల్లాలతో, విడివిడి భాగాలుగా విస్తరించి ఉంది. |
| ii) హిమాలయాలు నవీన ముడుత పర్వతాలు. ఇవి అవక్షేప శిలలతో ఏర్పడినవి. | ii) ద్వీపకల్ప పీఠభూమి 'గోండ్వానా భూమి'లో భాగం. ఇది పురాతన స్ఫటికాకార, కఠినమైన అగ్నిశిలలు, రూపాంతర శిలలతో కూడి ఉన్నది. |
| iii) హిమాలయాలు సమాంతరంగా ఏర్పడిన శ్రేణులు. వీని మధ్య లోయలు (డూన్‌లు) ఉన్నాయి. | iii) ద్వీపకల్ప పీఠభూమి తూర్పువైపునకు కొద్దిగా వాలి ఉంది. నదులు, భ్రంశాలు మరియు నిట్ర వాలులు దీనిని వేరు చేస్తున్నాయి. |
| iv) ఇక్కడ జీవనదులు ప్రవహిస్తున్నాయి. నిత్యం మంచుతో కప్పబడి ఉంటాయి. | iv) జీవనదులు లేవు. వర్షధార నదులే ఉన్నాయి. మంచుతో కప్పబడి అస్సలు ఉండవు. |
| v) ఖనిజ వనరులు చాలా తక్కువగా ఉన్నాయి. | v) లోహ, అలోహ ఖనిజాల వనరులు పెద్ద మొత్తంలో ఉన్నాయి. |

| హిమాలయ ప్రాంతం | ద్వీపకల్ప పీఠభూమి |
|---|---|
| vi) ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వత శిఖరాలకు హిమాలయాలు ప్రసిద్ధి. **ఉదా :** ఎవరెస్ట్, కాంచనజంగా, నందాదేవి, కైలాష్ మొదలగునవి. | vi) సాధారణ పర్వతాలు, కొండలకు మాత్రమే ప్రసిద్ధి. **ఉదా :** అనైముడి, దొడబెట్ట, అరోమకొండ మొ॥వి. |
| vii) ఎవరెస్ట్ (8848 మీ॥) శిఖరం ప్రపంచంలో మరియు హిమాలయాల్లో ఎత్తైన శిఖరం | vii) అనైముడి (2695 మీ॥) శిఖరం దక్షిణ భారతదేశంలో ఎత్తైన శిఖరం. |
| viii) గంగా, సింధు, బ్రహ్మపుత్ర నదులకు జన్మస్థలం. | viii) నర్మదా, తపతి, గోదావరి, కృష్ణా, మహానదులు ప్రవహిస్తున్నాయి. |

**(లేదా)**

**భారతదేశ వ్యవసాయ రంగానికి ఋతుపవనాల ఆవశ్యకత ఎంతో ఉంది. ఋతుపవనాల క్రమాన్ని వివరించండి.**

**జ.** 1) భారతదేశంలో ఆర్థిక వ్యవస్థకు ప్రాణమైన వ్యవసాయం ఋతుపవన వర్షాలపై అత్యధికంగా ఆధారపడి ఉంది.

2) భారత ఉపఖండం, హిందూ మహాసముద్రాల మధ్య ఋతువులను అనుసరించి మార్చి మధ్య నుండి సెప్టెంబర్ మధ్య వరకు గల ఆరుమాసాల పాటు నైరుతి దిశ నుండి, మరో ఆరు నెలల పాటు సెప్టెంబర్ మధ్య నుండి మార్చి వరకు ఈశాన్య దిశ నుండి వీస్తాయి.

3) ఉష్ణోగ్రతలలోని వైవిధ్యం అంతర అయన రేఖా అభిసరణ స్థానం, ట్రోపో ఆవరణం పై భాగంలో వాయు ప్రసరణం వంటి అనేక కారణాల వల్ల ఈ ఋతుపవనాలు ఏర్పడుతున్నాయి.

4) వేసవిలో భారత భూభాగంపై తీవ్ర అల్పపీడన వ్యవస్థ ఏర్పడుతుంది. అదే సమయంలో భూ భాగాన్ని ఆనుకుని ఉన్న సముద్ర ప్రాంతంలో అధిక పీడనం ఉంటుంది.

5) ఈ అధిక పీడన ప్రాంతం నుండి పైన పేర్కొన్న అల్పపీడన ప్రాంతం వైపు గాలులు వీయడాన్నే నైరుతి ఋతుపవనాలు అంటారు.

6) శీతాకాలంలో పైన పేర్కొన్న పీడన వ్యవస్థలు వ్యతిరేకంగా అవడంతో పవనాలు కూడా వ్యతిక్రమము అవుతాయి. అనగా పవనాలు భూభాగం నుండి సముద్రభాగం వైపు ఈశాన్యదిశ నుండి వీస్తాయి. కాబట్టి వాటిని ఈశాన్య ఋతుపవనాలు అంటారు.

**30. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించండి.**

**జ.** 1. ఆరోగ్యశ్రీ

2. వై.ఎస్.ఆర్. జలయజ్ఞం

3. మధ్యపాన నిషేధం

4. అమ్మ ఒడి

5. వై.ఎస్.ఆర్. ఆసరా

6. పేదలకు ఇళ్ళ స్థలాలు

7. జగనన్న విద్యావసతి మొదలైనవి.

**(లేదా)**

**పట్టణీకరణ వల్ల ఎదురవుతున్న సవాళ్ళను పేర్కొని, నివారణా మార్గాలు చూపండి.**

**జ.**
- ❖ వివిధ కారణాల వలన 'పట్టణ జనాభా' పెరగడాన్నే పట్టణీకరణ అంటారు. ప్రజలు ఎక్కువగా వ్యవసాయేతర పనులు చేపడుతూ నగరాలు, పట్టణాలలో నివాసం ఏర్పరచుకోవడమే పట్టణీకరణ.
- ❖ పట్టణీకరణకు కారణాలు 3. అవి సహజ వృద్ధి (పెరుగుదల), వలసలు, గ్రామీణ ప్రాంతాలను కలుపుకోవడం.
- ❖ **పట్టణీకరణ వల్ల ఎదురవుతున్న సవాళ్ళు, సమస్యలు :**

1) పట్టణ జనాభా పెరిగిపోతూ ఉండడం వల్ల స్థలం కొరత ఏర్పడుతుంది.

2) మురికివాడలు పెరిగిపోతున్నాయి. వలస కార్మికుల వల్ల ఇవి ఎక్కువవుతున్నాయి.

3) ధ్వని (వాహనాలను విరివిగా వినియోగించడం వల్ల) వాయు, నీటి కాలుష్యం ఏర్పడుతుంది.

4) పెరుగుతున్న వాహనాల వల్ల నిరంతర ట్రాఫిక్ సమస్య.

5) పెరుగుతున్న పట్టణ జనాభాకు గృహవసతి ఏర్పాటు పెద్ద సమస్య. అద్దెలు పెరిగిపోతున్నాయి.

6) మురుగు నీటి పారుదల సమస్య వర్షం సంభవించినపుడు డ్రెయిన్‌లు పొంగడం లాంటి సమస్యలు. ఇవి ఎన్నో అంటు వ్యాధులకు దారితీయవచ్చు.

7) వ్యక్తిగత వాహనాల వాడకం విపరీతంగా పెరగడం వలన కాలుష్యం ఏర్పడి ఆరోగ్య సమస్యలకు, స్థానికంగా వాతావరణ మార్పులకు దారితీస్తుంది.

8) భూమిలో కలిసిపోని (ప్లాస్టిక్, ఇతరాలు), కుళ్ళిపోవటానికి ఎక్కువ సమయం పట్టే పదార్థాల వినియోగం పెరగడం. దీని వలన చెత్త పెరగడం.

❖ **నివారణా మార్గాలు :**

1) గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు తగ్గించాలి. దానికిగాను గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పన గావించాలి.
2) చెత్తను రీసైకిల్ చేయటం, చెత్త శుద్ధి కర్మాగారాలు ఏర్పాటు చేయాలి.
3) ప్లాస్టిక్ వినియోగం వీలైనంత తగ్గించాలి, అవసరమైతే నిషేధించాలి.
4) ప్రజా రవాణాను మెరుగుపరచి, వాటి వాడకంపై ప్రోత్సహించాలి.
5) వివిధ పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాలలోనే ఏర్పాటు చేయాలి. అలాంటి వారిని ప్రోత్సహించాలి.

**31. మరో ప్రపంచ యుద్ధం గనుక వస్తే అది ప్రపంచ మానవులందరికీ అత్యంత ప్రమాదకరం – వ్యాఖ్యానించండి.**

**జ.** 1) ప్రపంచ యుద్ధాల కారణంగా ఎంతోమంది చనిపోయారు, గాయపడ్డారు.
2) మొదటి ప్రపంచ యుద్ధంలో 1 కోటి మంది చనిపోయారు. రెండవ ప్రపంచ యుద్ధంలో 2-2.5 కోట్ల మంది చనిపోయారు.
3) వీరిలో అధిక శాతం 40 సం॥లలోపు పురుషులే.
4) రెండు యుద్ధాలలో అణుబాంబులు, రసాయనిక ఆయుధాల పోటీ జరిగింది.
5) ఇవి ప్రమాదవశాత్తు పేలినా పూర్తి వినాశనం, మానవనష్టం జరిగే ముప్పుతో ప్రపంచం నేటికీ జీవిస్తుంది.
6) మరొక ప్రపంచ యుద్ధం వస్తే కనుక అది ప్రపంచ మానవులందరికీ ప్రమాదకరం.


**(లేదా)**

**73వ రాజ్యాంగ సవరణ వల్ల స్థానిక సంస్థలకు ఉపయోగముంటుందని మీరు భావిస్తున్నారా ? కారణాలు తెల్పండి.**

**జ.** 1) 73వ రాజ్యాంగ సవరణ వల్ల స్థానిక సంస్థలకు తప్పనిసరిగా ప్రయోజనం ఉంటుంది.
2) రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను గౌరవిస్తూ స్థానిక స్వపరిపాలనా ప్రభుత్వాలకు ఉండే విధులు, అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయానికి వదిలిపెట్టారు.
3) కొన్ని అంశాలలో కొంతమేర స్వయంప్రతిపత్తి స్థానిక ప్రభుత్వాలకు లభించింది.

**32. ఈ క్రింది గ్రాఫ్ పరిశీలించి విశ్లేషించండి.**

రేఖాచిత్రం : భారతదేశం, పాకిస్తాన్‌ల సైనిక ఖర్చు




OX = సంవత్సరాలు, OY = ఖర్చు రూపాయలలో

**జ.** రేఖాచిత్రం ఇరుగు పొరుగు దాయాది దేశాలైన భారత్, పాకిస్థాన్‌ల సైనిక ఖర్చును తెలియచేస్తుంది.

వారి సైనిక ఖర్చును, వారి ఖర్చు జిడిపిలో ఎంత శాతమో తెలియచేస్తుంది.

రూపాయలలో చూసినట్లయితే పాకిస్థాన్ సైనిక ఖర్చు కన్నా భారతదేశ సైనిక ఖర్చు చాలా ఎక్కువగా ఉంది. జిడిపిలో శాతాలను పోల్చినట్లయితే కొంచెం దగ్గరగానే ఉన్నాయి.

భారత్ చాలా పెద్ద దేశం. కాబట్టి దేశ రక్షణ కోసం తన సైనిక ఖర్చును యింకా పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**(లేదా)**

**ఈ క్రింద ఇవ్వబడిన సమాచారమును చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములను వ్రాయుము.**

కాల పట్టిక-I

| | |
|---|---|
| రష్యాలో సోషలిజంపై చర్చలు | • 1850 - 1880 |
| రష్యా సోషల్ ప్రజాస్వామిక కార్మికుల పార్టీ ఏర్పాటు | • 1898 |
| రక్తసిక్త ఆదివారం విప్లవం | • 1905 |
| మార్చి 2 – జారు చక్రవర్తి పరారీ అక్టోబరు 24 – పెట్రోగ్రాడ్‌లో బోల్షివిక్కులు తిరుగుబాటు | • 1917 |
| పౌర యుద్ధం | • 1918-20 |
| కొమిన్‌టర్న్ ఏర్పాటు | • 1919 |
| భూముల ఏకీకరణ ప్రారంభం | • 1929 |

**ప్రశ్నలు :**

**1. ప్రపంచములోనే మొదటిసారిగా సోషలిష్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన దేశము ?**

**జ.** రష్యా

**2. రష్యన్ చక్రవర్తులను ఏమని పిలుస్తారు ?**

**జ.** జార్‌లు

**3. సోషలిష్టు సిద్ధాంతాలను ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడానికి ఏర్పాటు చేయబడిన సంస్థ?**

**జ.** కొమిన్‌టర్న్ ఏర్పాటు

**4. రష్యాలో అంతర్గత యుద్ధం ఎప్పుడు జరిగింది ?**

**జ.** 1918–1920 సంవత్సరాల మధ్య


**33. A) భారతదేశ అవుట్‌లైన్ పటంలో క్రింది అంశాలను గుర్తించుము.**

**a)** 1) కుడంకుళం
2) నర్మదానది
3) థార్ ఎడారి
4) మణిపూర్

**(లేదా)**

**b)** 1) అత్యధిక జనాభా గల రాష్ట్రం
2) పగడపు దీవులతో ఏర్పడిన దీవి
3) లడక్
4) కేరళ

**జ.**



**B)** క్రింది దేశాలను ప్రపంచ అవుట్‌లైన్ పటంలో గుర్తించుము.

**a)** 1) దక్షిణ ఆఫ్రికా
2) ఈజిప్టు
3) పారిస్
4) వాషింగ్టన్

**(లేదా)**

**b)** 1) వియత్నాం
2) U.N.O. ప్రధాన కార్యాలయం
3) బ్రెజిల్
4) ఆస్ట్రేలియా

**జ.**

